నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో రేపు అలయ్ బలయ్


విజయలక్ష్మి

రాంనగర్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఈనెల 13వ తేదీ ఉదయం 10 గంటలకు అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రోగ్రామ్ కమిటీ చైర్‌పర్సన్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు విజయలక్ష్మి తెలిపారు. శుక్రవారం రాంనగర్‌లో హరియాణ రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ నివాసంలో ఆమె మాట్లాడారు. దసరా పండగ సందర్భంగా దత్తాత్రేయ కొన్నేళ్లనుంచి రాజకీయాలకు అతీతంగా దసరా అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు. అలయ్ బలయ్ కార్యక్రమంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ముఖ్యఅతిథులుగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, గౌరవ అతిథులుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబునాయుడు, ఉత్తరాఖండ్ గవర్నర్ గుర్మిత్‌సింగ్, మేఘాలయ గవర్నర్ సీహెచ్ విజయశంకర్, కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్, కుంజాపురం రామ్మోహన్‌నాయుడు, భూపతిరాజు శ్రీనివాస్‌వర్మ, ప్రహ్లాద్‌జోషి, అనుప్రియ పటేల్, అర్జున్‌రామ్ మేగ్వాల్, అన్నపూర్ణదేవి, ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి, వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, బీజేపీ ఎంపీలు డాక్టర్ కె.లక్ష్మణ్, ఈటెల రాజేందర్, డీకే అరుణ, రఘునందన్‌రావు, ధర్మపురి అరవింద్ మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, వివిధ రాజకీయ పార్టీల అధ్యక్ష, కార్యదర్శులు, జీహెచ్ఎంసీ మేయర్ హాజరవుతారని విజయలక్ష్మి పేర్కొన్నారు.



ముషీరాబాద్ అభివృద్ధికి కృషి

● ఎమ్మెల్యే ముఠా గోపాల్



రాంనగర్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్ నియోజకవర్గం సమగ్రాభివృద్ధి, పేదల సంక్షేమానికి కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. నియోజకవర్గం నుంచి రెండోసారి తనను ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి వ్యవస్థల ఆధునికీకరణకు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలకు దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు. రావణాసురుడి సంహార కార్యక్రమాలకు కావాల్సిన ఏర్పాట్లకు సహకారం అందిస్తున్నానన్నారు. ఆలయాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముషీరాబాద్ నియోజకవర్గం ప్రజలకు బీఆర్ఎస్ నాయకుడు ముఠా జైసింహ దసరా పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.

అడిక్‌మెట్‌లో 5 వేల బీజేపీ సభ్యత్వం పూర్తి



రాంనగర్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): అడిక్‌మెట్ డివిజన్‌లో బీజేపీ సభ్యత్వానికి మంచి స్పందన వచ్చిందని డివిజన్ మాజీ అధ్యక్షుడు పాశం సాయికృష్ణయాదవ్ తెలిపారు. డివిజన్‌లో ఇప్పటి వరకు 5 వేల సభ్యత్వం జరిగిందని, ఈ నెల 15వ తేదీ వరకు టార్గెట్‌ను పూర్తి చేస్తామన్నారు. శుక్రవారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. అడిక్‌మెట్ డివిజన్ ప్రజలకు, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో పండగను జరుపుకోవాలి



రాంనగర్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): విజయదశమి పండగ రాష్ట్ర ప్రజలకు నూతన విజయాలు అందించాలని కోరుకుంటున్నట్లు మాజీ ఎంపీ, టీడీపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి కంభంపాటి రామ్మోహన్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పండగను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.


సంప్రదాయాలకు ప్రతీక నవరాత్రి వేడుకలు



కవాడిగూడ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రజలందరూ విజయదశమి పండగను ప్రశాంతంగా జరుపుకోవాలని తెలంగాణ న్యాయవాదుల జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి కోరారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు దసరా నవరాత్రి వేడుకలు ప్రతీకగా నిలిచాయన్నారు. దసరా వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. న్యాయవాదులు, రాష్ట్ర ప్రజలకు ఆయన దసరా శుభాకాంక్షలు తెలిపారు.

















ఆంధ్రజ్యోతి ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి అంజిరెడ్డి : 99859 21362



'అన్ని రాష్ట్రాల్లో గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయాలి'

రాంనగర్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో మాదిరిగా అన్ని రాష్ట్రాల్లో గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయాలని ప్రధాని మోదీకి మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు. విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో విలేకరులతో ఆయన శుక్రవారం మాట్లాడారు. విద్యతోనే దేశాభివృద్ధి జరుగుతుందని ప్రధాని మోదీకి రాసిన లేఖలో పేర్కొన్నట్లు చెప్పారు.

మార్కెట్ యార్డ్‌ను అధునాతనంగా తీర్చిదిద్దాలి

● కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్



చిక్కడపల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ మార్కెట్ యార్డ్‌ను అధునాతనంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ. పావని వినయ్‌కుమార్ తెలిపారు. అశోక్‌నగర్ నుంచి దోమలగూడను కలుపుతూ నిర్మిస్తున్న వంతెన నాలుగు నెలల్లో వినియోగంలోకి వస్తుందన్నారు. డివిజన్‌లో అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్నామన్నారు. కాలనీలు, బస్తీలు, అపార్ట్‌మెంట్లలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. హుస్సేన్‌సాగర్ నాలాకు ప్రహరీ నిర్మించినా కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని, డివిజన్‌లో మరో గ్రంథాలయాన్ని నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి సహకారంతో డివిజన్‌లో మరిన్ని అభివృద్ధి పనులు చేసేందుకు కృషి చేస్తానని కార్పొరేటర్ తెలిపారు.



బీసీ కులగణనపై ప్రభుత్వం నిర్ణయం హర్షణీయం


దిడ్డి రాంబాబు

బర్కత్‌పుర, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): బీసీ కులగణనను రెండు నెలల్లో పూర్తి చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయమని జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ దిడ్డి రాంబాబు అన్నారు. శుక్రవారం బర్కత్‌పురలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఐసీసీ అధినేత రాహుల్‌గాంధీ బీసీల రాజకీయ అభివృద్ధి కోసం కుల గణన చేపట్టాలని కోరారని, సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్నారని అన్నారు. దీనిలో మాజీ ఎంపీ వి. హనుమంతరావు కృషి ఎంతో ఉందన్నారు. బీసీలు ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. కులగణనకు బీసీలు పూర్తి సహకారం అందించాలన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ప్రభుత్వాన్ని విమర్శించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నాయన్నారు.









నేడు అంబర్‌పేటలో

రావణ దహనం



అంబర్‌పేట, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతియేటా దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లో అత్యంత వైభవంగా అయిదు అడుగుల రావణ దహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. 1978లో ఆనాటి అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ప్రధాన కార్యదర్శిగా మాజీ ఎంపీ వి.హనుమంతరావు నేతృత్వంలో ఈ రావణ దహన కార్యక్రమం ప్రారంభించారు. 1993లో ఆనాటి అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ప్రధాన కార్యదర్శిగా కె.దుర్గాప్రసాద్ రెడ్డి, కోశాధికారి చింతల శ్రీనివాస్ ముదిరాజ్‌లు 25 అడుగుల పది తలల రావణ దహనాన్ని, దసరా సమ్మేళనాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ రావణ దహన కార్యక్రమం నేటికీ సంప్రదాయబద్ధంగా నిర్విఘ్నంగా కొనసాగుతున్నది. ఈ నెల 12వ తేదీ సాయంత్రం 7 గంటలకు అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లో రావణ దహనం, దసరా సమ్మేళన వేడుకలు నిర్వహించనున్నారు.











జలమండలి కాంగార్ యూనియన్ ఆవిర్భావం

బర్కత్‌పుర, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ఐఎన్‌టీయూసీకి అనుబంధంగా జలమండలి కాంగార్ యూనియన్ ఆవిర్భవించింది. ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి.చంద్రశేఖర్ సమక్షంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శుక్రవారం బర్కత్‌పురలోని ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో మాజీ ఎంపీ, ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జి.సంజీవరెడ్డి కార్యవర్గ వివరాలను వెల్లడించారు. అధ్యక్షుడిగా ఎం.రాజిరెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా బి.భూమయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కె.రామరాజు, ప్రధాన కార్యదర్శిగా సీ.హెచ్.సురేష్‌బాబు, కోశాధికారిగా టి.సురేష్, ముఖ్య ఉపాధ్యక్షుడిగా ఆర్.సీతయ్య ఎంపికయ్యారు. వారికి నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ కార్యవర్గ సభ్యులు అర్జున్‌వర్మ, బీఆర్ శ్రీనివాస్, ప్రవీణ్‌కుమార్, బాషయ్య, రఘునాథ్, నరేందర్ పాల్గొన్నారు.







గుర్తుతెలియని మహిళ మృతి


మహిళ మృతదేహం

బర్కత్‌పుర, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ఫలక్‌నుమా రైల్వే స్టేషన్‌లో గుర్తు తెలియని మహిళ మృతి చెందింది. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. ఫలక్‌నుమా రైల్వే స్టేషన్‌లో జనరల్ బుకింగ్ హాల్‌లో 55 నుంచి 60 ఏళ్ల వయసు గల మహిళ మృతి చెందింది. ప్రయాణికులు రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.





ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | అంజిరెడ్డి : 99859 21362


నల్లకుంటలో మదర్ డైరీ పార్కులో బి.రవికృష్ణశాస్త్రి, రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన చండీ హోమంలో పాల్గొన్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కాలేరు పద్మావెంకటేష్ దంపతులు


ముషీరాబాద్ కమలానెహ్రూనగర్‌లో ప్రజావెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ. అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో దుర్గామాతకు పూజలు చేసిన ఎమ్మెల్యే ముఠాగోపాల్, నాగేష్ ముదిరాజ్ తదితరులు


లలితానగర్‌లోని శ్రీసిద్ధి భవానీ మల్లికార్జునస్వామి దేవాలయంలో జరిగిన అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీ వి.హనుమంతరావు, టీపీసీసీ కార్యదర్శి జీఎన్.కేశవ్, ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్‌యాదవ్, సురేష్‌కుమార్ తదితరులు


కవాడిగూడ తాళ్లబస్తీలో సాయిఫ్రెండ్స్ అసోసియేషన్ ఏర్పాటుచేసిన అమ్మవారికి పూజలు నిర్వహించిన మహిళలు

ఆలయాలు, మండపాల్లో
ఘనంగా నవరాత్రి పూజలు

ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లో ఆలయాలు, మండపాల్లో నవరాత్రి పూజలు ఘనంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం ఆయా నియోజకవర్గాల్లోని ఆలయాలు, మండపాల్లో ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు పూజలు నిర్వహించారు.

- ముషీరాబాద్/అంబర్‌పేట జోన్ బృందం, ఆంధ్రజ్యోతి


గోల్నాక శాంతినగర్‌లో దుర్గామాతకు పూజలు నిర్వహించిన బాగ్‌అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి, బీఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకుడు బి.వెంకటరెడ్డి తదితరులు


రాంనగర్‌లోని అభయాంజనేయస్వామి ఆలయంలో అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ గ్రేటర్ నాయకుడు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు, ఆలయ కమిటీ ప్రతినిధి జి.శ్రీనునాయుడు తదితరులు


రాంనగర్‌లో అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రేషం మల్లేష్, సిరిగిరి శ్యామ్ తదితరులు


ముషీరాబాద్ గంగపుత్ర కాలనీలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ నాయకుడు ముఠా జైసింహ, నాయకులు అశోక్‌కుమార్, గోవింద్, దీన్‌దయాల్‌రెడ్డి, చందు తదితరులు


చిక్కడపల్లిలోని నేతాజీ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన హోమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ పలుస బాల్‌రాజ్‌గౌడ్ తదితరులు

చిక్కడపల్లి వివేక్ నగర్‌లో శక్తి సేవ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో పూజలు నిర్వహించిన మాజీ మంత్రి కృష్ణాయాదవ్




బతుకమ్మకుంటలోని శ్రీమైసమ్మ ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ కమిటీ చైర్మన్ కోటం శివకుమార్ తదితరులు


అంబర్‌పేట మహాకాళి, భోలక్‌పూర్ దేవునితోటలోని భవానీశంకర ఆలయాల్లో మహిషాసుర మర్దిని అలంకరణలో అమ్మవారు


కాచిగూడలోని సాయికృష్ణ న్యూరో ఆస్పత్రిలో దుర్గాదేవి పూజలో ఎండీ జి. రాంరెడ్డి, వైద్యులు టి.వి.శ్రీనివాస్, ఏ.ఆర్‌రెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, చంద్రకాంత్, చలపతిరావు, ప్రణయ్, డాక్టర్ ఎం.ఎస్.రావు, శ్రీధర్‌రెడ్డి


చిక్కడపల్లి అరుంధతి నగర్ బస్తీలో ఏర్పాటు చేసిన మండపంలో పూజలు నిర్వహించిన టీజేఎస్ ముషీరాబాద్ కన్వీనర్ మెరుగు శ్రీనివాస్‌యాదవ్‌ను సన్మానిస్తున్న నిర్వాహకులు

మూసీలో దూకి మహిళ ఆత్మహత్య


మహిళ మృతదేహం

బర్కత్‌పుర, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మూసీలోకి దూకి గుర్తుతెలియని మహిళ ఆత్మహత్య చేసుకుంది. కాచిగూడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చాదర్‌ఘాట్ బ్రిడ్జి వద్ద శుక్రవారం సాయంత్రం సుమారు 45 ఏళ్ల వయసు గల గుర్తుతెలియని మహిళ మూసీలోకి దూకింది. వాహనదారులు గుర్తించి పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించారు. కాచిగూడ పోలీసులు డీఆర్ఎఫ్ బృందంతో కలిసి బురదలో కూరుకుపోయిన మహిళా మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. ఆ మహిళ ఎవరు? ఎందుకు ఆత్మహత్య చేసుకుంది? అన్న వివరాలు తెలియాల్సి ఉన్నదని పోలీసులు తెలిపారు.

చిక్కడపల్లి పీఎస్‌లో ఆయుధపూజ

చిక్కడపల్లి/ముషీరాబాద్, అక్టోబరు 12 (ఆంధ్రజ్యోతి): విజయదశమి సందర్భంగా చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఆయుధపూజ నిర్వహించారు. ఏసీపీ ఎల్. రమేశ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య ఎస్ఐలు నాగరాజు, అభిలాష్, సిబ్బంది పాల్గొన్నారు. గాంధీనగర్ సెక్షన్ విద్యుత్‌శాఖ కార్యాలయంలో కూడా ఆయుధ పూజ నిర్వహించారు. ఏఈ సుధామ, సిబ్బంది పాల్గొన్నారు. భోలక్‌పూర్ డివిజన్ గంటసాల క్రీడా మైదానంలో బాక్సర్ కృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయుధ పూజ నిర్వహించారు. బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వై. శ్రీనివాస్‌రావు, ఉపాధ్యక్షుడు శంకర్‌గౌడ్, నాయకులు లక్ష్మణ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


ఆయుధపూజలో పాల్గొన్న ఏసీపీ రమేశ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ సీతయ్య తదితరులు

కళాకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి


పురస్కారాలను అందజేస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

చిక్కడపల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): కళాకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని టీపీసీసీ ప్రచార కమిటీ కో-కన్వీనర్, పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శిఖరం ఆర్ట్ థియేటర్స్, ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం త్యాగరాయగానసభలో నమోస్తుతే దుర్గే విజయనంది పురస్కారాల ప్రదానసభ ఘనంగా జరిగింది. కేంద్ర మాజీ మంత్రి ఎస్. వేణుగోపాలాచారితో కలిసి కళాకారులకు పురస్కారాలను బహూకరించి, వారిని సన్మానించారు. కార్యక్రమంలో శిఖరం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయంలో చండీహోమం

చిక్కడపల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో శుక్రవారం చండీహోం నిర్వహించారు. గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్ దంపతులు ముఖ్యఅతిథులుగా పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఈవో దేవనాథం, బీజేపీ నేతలు పి. నర్సింగ్‌రావు, ఆకుల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.


హోమంలో కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్ దంపతులు తదితరులు


వృద్ధులకు నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న మామిడి సోమయ్య

వృద్ధులను ఆదుకోవాలి

నల్లకుంట, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): వృద్ధులను ఆదుకోవాలని సీనియర్ పాత్రికేయుడు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. తల్లిదండ్రులను అనాథలుగా చేయడం తగదన్నారు. తన తండ్రి మామిడి రామయ్య 14వ వర్ధంతి సందర్భంగా స్పందన ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధాప్యంలో వృద్ధులకు శుక్రవారం నిత్యావసరాలను పంపిణీ చేశారు.

'ఆహార కల్తీ నివారణకు కఠిన చట్టాలు చేయాలి'

చిక్కడపల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి):ఆహారకల్తీ నివారణకు కఠిన చట్టాలను చేయాల్సిన అవసరం ఉందని వినియోగదారుల మండలి రాష్ట్ర అధ్యక్షుడు సాంబరాజు చక్రపాణి అన్నారు. శుక్రవారం సాయంత్రం గోల్కొండ చౌరస్తాలోని మండలి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వినియోగదారులు వస్తువుల కొనుగోలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

సమావేశంలో దక్షిణాది రాష్ట్రాల కన్వీనర్ పల్లెపాడు దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



















ఆంధ్రజ్యోతి ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
అంజిరెడ్డి : 99859 21362